TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :30 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.24.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# స్థానికంపై సెర్చ్ కమిటీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పార్టీపరంగా సెర్చ్ కమిటీ ఏర్పాటు చేయాలని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నిర్ణయించింది. ఆ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమించారు. ఈనెల 28వ తేదీలోపు ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలా%ౌ%వద్దా అనే అంశాన్ని ఈ కమిటీ నిర్ణయిస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ఈనెల 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. శనివారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన పీఏసీ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బీ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీసీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలను నిర్వహించాలనే హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. తాజా రాజకీయ పరిణామాల పై చర్చించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీపై సుదీర్ఘంగా చర్చించింది. యావత్తు పార్టీని స్థానిక ఎన్నికలకు సంసిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసింది. ఈ ఎన్నికలతో ముడి పడి ఉన్న బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చేందుకు న్యాయ నిపుణుల సలహాలను తీసుకోవాలని భేటీలో నిర్ణయించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రానికి చెందిన ప్రజాస్వామ్య వాది, రాజ్యాంగ నిపుణులు జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల పీఏసీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ఒకవైపు స్థానిక సంస్థల ఎన్ని కలను ఎదుర్కొంటూనే%ౌ% జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా ముందుకు పోవాలని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని క్యాడర్‌ను ఇప్పటికే సమాయత్తం చేస్తున్నారనీ, దాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. ముఖ్యంగా నాయకుల మధ్య ఐక్యతను సాధించే దిశగా కృషి చేయాలని సమావేశం ఆదేశించింది. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుంటే, మరో వైపు ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసేలా వ్యవహరిస్తున్నాయని సమావేశం అభి ప్రాయపడింది. రాష్ట్రంలో యూరియా సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వం కారణమైతే%ౌ% రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని బీజేపీ, బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయనీ, ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో పార్టీ నాయకులు విఫలమవుతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించి, ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై చర్చించారు.

ఓట్ చోరీ ప్రచారలోగో ఆవిష్కరణ

పీఏసీ సమావేశంలో 'ఓట్ చోరీ' ప్రచార లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈనెల 26న ఓట్ చోరీపై ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి బీహార్‌లో పర్యటించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమనేది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లక్ష్యమని చెప్పారు. అందువల్ల బీసీలకు మేలు జరగాల్సిందేనన్నారు. రాహుల్‌గాంధీ, పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కులగణన చేపట్టామని తెలిపారు. బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రి వర్గంలో ఆమోదించి అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసుకున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50శాతానికి మించకుండా కేసీఆర్ చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. దీని ప్రకారం బీసీలకు ఒక శాతం కూడా రిజర్వేషన్లు రావని తెలిపారు. ఈ అడ్డంకిని తొలగించేందుకు తాము ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చిన గవర్నర్‌కు పంపితే, ఆయన కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. 90 రోజుల్లో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించినట్టు తెలిపారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందన్నారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి ఎక్కువ సమయం పడుతోందన్నారు.

## తెలంగాణలోనూ సర్ జరగాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలోనూ సర్ జరగాలనీ, ఓటర్ల ప్రక్షాళన జరిగితే ఒక్క హైదరాబాద్‌లోనే మూడు, నాలుగు లక్షల బోగస్ ఓట్లు పోతాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు ట్యాంపరింగ్ అంశం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమికి అనుకూల పరిస్థితులున్నాయనీ, కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య సీట్ల పంచాయతీ నడుస్తున్నదని మంత్రి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధుల తో ఇష్టాగోష్టి నిర్వహించారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో వైసీపీ మద్దతు అడగకున్నా వాళ్లే ముందుకొచ్చి మద్దతు ప్రకటించారనీ, తెలంగాణలో ఫలానా ఇస్తేనే, పనిచేస్తేనే మద్దతిస్తామని బీఆర్ఎస్ నేతలు అనటం సరిగాదని అన్నారు. ఇప్పటి వరకూ మద్దతుపై ఆ రెండు పార్టీలనూ సంప్రదించలేదని స్పష్టం చేశారు. తమకు వేరేవాళ్ల మద్దతు అవసరం లేదనీ, తొలి బీసీ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ గెలుపునకు ఎన్డీయే కూటమి ఓట్లు చాలని నొక్కి చెప్పారు. తాను ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ నుంచి వచ్చాననీ, ఆర్ఎస్ఎస్ స్క్రిప్టు బరాబర్ చదువుతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోని వాళ్లంతా వంద శాతం అవినీతిపరులనీ చెప్పలేదనీ, అన్ని పార్టీల్లోనూ మంచోళ్లు, అవినీతి పరులుంటారని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి వచ్చే మంచోళ్లను తమ పార్టీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. రాజశేఖర్‌రెడ్డి, కేసీఆర్ హయాంలోనూ ఫిరాయింపులు జరిగాయనీ, రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత అదే జరుగుతున్నదని తెలిపారు. గువ్వలబాలరాజు చేరిక ఫామ్‌హౌజ్ కేసుతో సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూత్ ఓటర్లు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. ఇతర పార్టీల నేతల చేరికలపైనే దృష్టి పెట్టకుండా క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై ప్రణాళికాబద్ధం గా ముందుకెళ్తున్నామనీ, అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. జూబ్లీ ఉప ఎన్నికపై ఫోకస్ పెట్టి పనిచేస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలని మరోమారు డిమాండ్ చేశారు. తాము ఇష్యూ బేస్డ్‌గానే విమర్శలు చేస్తాముగానీ, ఇష్టమొచ్చినట్టు నేతలను తిట్టబోమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో శత్రువులం కాదు ప్రత్యర్థులమేనన్నారు. సిద్ధాంతపరంగా, సమస్యల మీద చర్చజరగాలిగానీ, పేగులు మెడలేసుకుం టా%ౌ%బొంద పెడతా..ఏం పీకలేవు..ఇవేం మాటలు అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ రేటుకు యూరియా అమ్మకాలకు రేవంత్‌రెడ్డి సర్కారు అడ్డుకట్ట వేయాలని కోరారు. చైనా, రష్యా దిగుమతి పెంచుకునే ప్రయత్నం చేస్తున్నామనీ, రామగుండం ఫ్యాక్టరీలో ఏర్పడిన టెక్నికల్ సమస్యను పరిష్కరించేందుకు విదేశాల నుంచి ఒక బృందం వచ్చిందని తెలిపారు. రామగుండంలోనూ త్వరలో యూరియా ఉత్పత్తి ప్రారభమవుతుందని చెప్పారు. జాంబియా, అర్జెంటీనా దేశాల్లో రేర్ మెంటల్స్ గనులు తవ్వి మన దేశానికి తరలించేందుకు ఆ దేశాలతో ఒప్పందాలు జరిగాయని చెప్పారు. మైనింగ్ చట్టాల్లో సంస్కరణ లు తీసుకురాబోతున్నామన్నారు. తెలంగాణలో ఎమ్ఎమ్‌టీఎస్ పొడిగింపునకు, మెట్రో రెండో ఫేస్ విస్తరణకు, జాతీయ రహదారుల నిర్మాణాలకు, 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు కేంద్రం సహకరిస్తున్న దని తెలిపారు. సింగరేణి కార్మికులు కట్టే ఐటీని తిరిగి వారి ఖాతాల్లో తిరిగి జమచేస్తామని చెప్పారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం అధికారికంగా నోటీసులు పంపారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమవుతుందని సమాచారం. బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారనీ, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత జులై 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజరుకుమార్, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, టి ప్రకాశ్ గౌడ్, కష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసుల నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఎమ్మెల్యేల్లోనూ చర్చ జరుగుతున్నది.

నోటీసులు అందాయి : కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కష్ణమోహన్‌రెడ్డి తనకు నోటీసులు అందాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నట్టు చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానన్నారు.

తాను అసలు పార్టీ మారలేదనీ, సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గుర్తు చేశారు. గద్వాల నియోజకవర్గ అభివద్ధి కోసమే తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని వివరించారు. నోటీసులు జారీచేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, దానికి సంబంధించిన ప్రక్రియను చేపట్టాలని అసెంబ్లీ కార్యదర్శి నరసింహ్మాచార్యులను ఆదేశించారు.

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ నదీ ప్రక్షాళన చేసి తీరుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఓ హోటళ్లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఆర్థిక భవిష్యత్‌కు మూసీ ప్రక్షాళనే పునాదని పేర్కొన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదనీ, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమని నొక్కి చెప్పారు. మనం రూపొందించే విధానాలు, కాపాడే అడవులు, పునరుద్ధరించే




నదులు, సృష్టించే ఉపాధి మొదలగు అభివృద్ధి పనులు తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం, కార్బన్ న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంబిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు.

## ఓట్ల చోరీ .. ప్రచార లోగో ఆవిష్కరణ




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు.

## జూరాల 44 గేట్లు ఎత్తివేత



ధరూరు : అమృత్ తెలంగాణ: జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నుంచి ఎగువ ప్రాంతం నుంచి 4 లక్షల 8వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దాంతో 44 గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 4 లక్షల 18 వేల 912 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల నీటిమట్టం సామర్థ్యం 9.965 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 6.695 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఎడమ కాల్వకు 820 క్యూసెక్కులు, కుడికాలువకు 470 క్యూసెక్కుల నీటిని పంపిస్తున్నారు.

## అదిలాబాద్ రైల్వే స్టేషన్లో అన్నదానం



అన్నదానం చేస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తిరుమల చారిటబుల్ ట్రస్ట్‌లివారి ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలొ రైల్వే స్టేషన్లో లొ మహా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు,కుర్ర నరేష్,బండ మల్లికార్జున్, సామల రవి మణి , రాజు యాదవ్ బండ సునీల్ కుమార్,చంద్రకాంత్ రెడ్డి, అనుముల ఉదయ్ కిరణ్,అయతీ సుమంత్,కౌశిక్ రెడ్డి, పాల్గొనడం జరిగింది..

## బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జన్మదిన సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని ఆప్యాయంగా పలకరిస్తున్న ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నేరడిగొండ లోని లక్ష్మి గార్డెన్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆడే గజేందర్ శాలువాతో సన్మానించిన అనంతరం కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, ఎస్కె అలీమ్, దినేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 23 కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లిలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద 130 మంది లబ్ధిదారులకు రూ. 1,30,15,080 విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందని, వారి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ పింఛన్లు అందించారని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఆదరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పిచ్చి మొక్కలను తొలగింపు




శుభ్రం చేస్తున్న అధ్యాపకులు,విద్యార్థులు

కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 23 పట్టణంలోని డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల భాగస్వామ్యంతో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని క్రిమి కీటకాలనుండి జాగ్రత్త వహించాలని అధ్యాపకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సందీప్ కుమార్ మాట్లాడుతూ చుట్టు పక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం మనందరి భాద్యత అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. వి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో ముఖ్య కూడళ్లలో సిసి కెమేరాలు ఏర్పాటు, ఎస్ఐ: కిరణ్ కుమార్




సిసి కెమేరాలతో ఎస్ఐ కిరణ్ కుమార్

మెట్పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 23 మెట్ పల్లి పట్టణంలో నేరాల నియంత్రణకు, ప్రజల రక్షణ ధ్యేయంగా పలు ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ, సమాజ శాంతి భద్రతల దృష్ట్యా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. నేరాల నియంత్రణలో ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.సిసి కెమేరాలు నేరాల నియంత్రణతో పాటు,నేరస్తులను సులువుగా పట్టుకొని అవకాశం ఉంటుంది అని నేరాలకు పాల్పడేవారు కూడా చేయకుండా నియంత్రణకు ఉపయోగపడుతుందని అన్నారు,కేసులను సులువుగా చేధించడానికి దోహద పడతాయని,దొంగతనాలు,జరగకుండా నియంత్రిస్తుందనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అజాగ్రత్త ఉండకూడదని తెలిపారు.

## వెంకటాపూర్లో రోడ్డు ప్రమాదం, పోలీసువాహనం లో తరలించిన సీఐ : సురేష్ బాబు




బాధితులను పోలీసు వాహనంలో తరలిస్తున్న సీఐ సురేష్ బాబు

కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 23 కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది, అదే సమయంలో జగిత్యాల నుండి కోరుట్ల వస్తున్న సీఐ సురేష్ బాబు వెంటనే స్పందించి ప్రమాదంలో గాయపడిన బాధితులను పోలీస్ వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించారు. సీఐ ఉదార స్వభావానికి పలువురు అభినందించారు, ప్రతి ఒక్కరు ఈ విధంగా ఎదుటివారి పట్ల బాధ్యతతోవుంటే ప్రజలకు సహకాలంలో సహాయ సహకారాలు అందుతాయనీ,ప్రజలు మాట్లాడుకున్నారు,రోడ్డుప్రమదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

## అంగరంగ వైభవంగా పొలాల పండుగ మహొత్సవం తాంసి లో చారిత్రాత్మిక ఘట్టం

**జిల్లాలో అధికారికంగా నిర్వహించిన పొలాల పండుగ రాబోయే రోజుల్లో ఆదిలాబాదు జిల్లా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి పొలాల పండుగ ప్రొఫెసర్ తిరుమల్ రావ్ జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు .**







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పొలాల పండుగ – ఎద్దుల పండుగ జాతరలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం శనివారం తాంసి మండలంలో నిర్వహించిన పొలాల పండుగ , ఎద్దుల పండుగ జాతర కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ లను గ్రామస్తులు సంప్రదాయ మేళతాళాలతో, ఘన స్వాగతం పలికారు. స్టేట్ టీమ్ NGO Aadhyakala (ఆద్యకళా) ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో నిర్వహించారు కార్యక్రమం ప్రారంభోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేసి పండుగకు శుభారంభం చేశారు. అనంతరం, ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఈ పండుగలు గ్రామీణ జీవనశైలిలోని సంప్రదాయాలను, వ్యవసాయానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించే వని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు జ్ఞాపికను అందజేయడం జరిగింది. జిల్లాలో పొలాల పండుగ సంస్కృతి సంప్రదాయాలతో “పొలాల పండుగ మన సంస్కృతిని, వ్యవసాయాన్నీ ప్రతిబింబించే పండుగ ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేలా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా ఘనంగా నిర్వహించుకున్నామని , వచ్చే ఏడాది ఆదిలాబాదు నుండే కాదు హైదరాబాదు నుండి పర్యాటకులు వచ్చేలా యువత కలసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ప్రొఫెసర్ మాట్లాడుతూ తాంసి మండలం లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనం తో , ఎన్నో హంగులతో, పారే నది తో, ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ నేల లో ఇంతటీ మహత్తర ఘట్టాన్ని ఈ రోజు ఇక్కడ ఏర్పాటు చేసుకున్నామని, అందుకు కలెక్టర్,, గ్రామ ప్రజలు, జిల్లా యంత్రాంగం సహయ సహకారాలు అందించి , మంచి కార్యక్రమానికి పునాది వేయడం జరిగిందనీ అన్నారు. ఇది ప్రకృతి పండుగ యువత ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ముందుకు రావాలని కోరారు. జిల్లా కలెక్టర్ నుద్దేశించి మాట్లాడుతూ ఆయన యువకుడు కాదు వృద్ధుడు, తలపండిన వారు, ఆలోచన లో జ్ఞానం కలిగినవారు అని కొనియాడారు. కలెక్టర్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి అందరితో సమావేశాలు నిర్వహించుకుని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లను తావివ్వకుండా అందరి సహకారం తో విజయవంతం చేశారని కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాదు జిల్లాకు వందేళ్ల చరిత్ర ఉందని, ఈ ప్రకృతి పండుగ రైతులు, మానవులు, పశువులు ప్రకృతితో ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగాల తో కూడుకున్న ఈ పండుగ గురించి తెలంగాణ లో తెలియజేయబోతున్నామని, ఇది ఈ ఏడాది నుండే ప్రారంభించుకున్నామని, ప్రతీ ఏడాది ఇలాగే ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ రోజు ఎంతో శుభదినమని, ఈ పండుగను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఇదే ప్రథమం అని, భవిష్యత్తులో తరతారులుగా గుర్తుండిపోయే రోజూ అని అన్నారు. ఈ పండుగ రోజూ ఉపవాసం ఉండి ఎద్దులను అలంకరించి హనుమాన్ ఆలయం చుట్టూ త్రిప్పుతూ పండుగను నిర్వహించుకుని ఉపవాసదీక్ష విరమిస్తారన్నారు. ఈ సందర్భంగా మంచి అలంకరణలతో ఉన్న ఎద్దుల ను గుర్తించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. తాంసి కి మంచి చరిత్ర ఉందని , రానున్న రోజుల్లో మంచి టూరిజంగ చరిత్రకెక్కుతుందని, అందుకు పర్యాటకరంగం గా తయారయ్యేలా యువత చొరవ చూపాలని యస్ పి అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆద్వర్యంలో సారధి కళాకారుల ఆట పాట, మిట్టురవి బృంద కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ మహొత్సవం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, గ్రంథాలయ ఛైర్మెన్, మల్లెపూల నర్సయ్య, అడ్డి భోజారెడ్డి, రవికిరణ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులు తీసుకోవలిసిన జాగ్రత్తలు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్

1) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా online లో అప్లై చేసుకొని సంబంధిత పత్రాలు police స్టేషన్ లో ఇవ్వగలరు.

(ఆన్లైన్ పోర్టల్ లింకు : https://policeportal.tspolice.gov.in/index.htm ను సందర్శించి తగు వివరాలను నమోదు చేసుకొని ,వాటి యొక్క ప్రింట్ అవుట్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమర్పించ గలరు)

2) Online లో అప్లై చెసుకున్న తర్వాత వచ్చే QR code ని మీ గణేష్ మండపం లో, మీ మండపం దగ్గరికి వచ్చే పోలీస్ అధికారికి కనబడే విధంగా ఉంచగలరు.

3) గణేష్ మండపానికి పైన విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్ స్తంభానికి దూరంగా మండపం ప్రతిష్టించుకోగలరు.

4) విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని మాత్రమె గణేష్ మండపానికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి .

5) గణేష్ మండపం లో అగ్ని ప్రమాద జాగ్రత్తలు తీసుకోవాలి. గణేష్ మండపానికి దగ్గరగా నీటి తో నిండిన బకెట్, ఇసుక తో నింపిన బకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలి.

6) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా CC కామెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

7) గణేష్ మండపం లో ఏర్పాటు చేసుకున్నటువంటి విద్యుత్ తీగలు మండపానికి వచ్చే భక్తులకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు విద్యుత్ తీగల జాయింట్ లను టేప్ తో వేయాలి.

8) గణేష్ మండపం లో ఎల్లప్పుడూ రాత్రి సమయంలో గాని పగలు సమయం లో గాని కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండేటట్లు చూసుకోవాలి.

9) చుట్టు ప్రక్కల నివసించే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దాన్ని ఇచ్చే లౌడ్ స్పీకర్స్ ని ఉపయోగించకపోవడమే మంచిది.

10) రోడ్డు కి దగ్గర కాని రోడ్డు మీద కాని గణేష్ మండపం ఏర్పరచుకున్నట్లయితే వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగేట్లు ఉండకూడదు.

11) గణేష్ స్తాపన గురించి గాని నిమజ్జనం గురించి గాని వేరే సామాజిక వర్గానికి ఇబ్బంది కలిగించే విధంగా సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేయకూడదు.

12) నిమజ్జన సమయంలో సంభవించే ప్రమాదాలను నివారించడానికి మీరు కొన్ని నియమాలను అనుసరించడం ద్వారా మీ గణేష్ చతుర్థిని సంతోషంగా మరియు సురక్షితంగా చేసుకోగలరు.

13) ఊరేగింపులు

నిమజ్జన ఊరేగింపులో అన్ని వయసుల భక్తులు పాల్గొంటారు. ఈ ఊరేగింపులలో భక్తులందరూ రోడ్లపై నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని జరుపుకుంటారు. ఊరేగింపు ప్రారంభించే ముందు, ఊరేగింపు ఏ మార్గంలో వెళ్తుందో మీరు ఎల్లప్పుడూ ఆలోచించాలి. ఊరేగింపును నడిపించే బాధ్యత కనీసం ఇద్దరికి అప్పగించాలి. ఒకరు రోడ్డు ట్రాఫిక్‌కు మార్గనిర్దేశం చేయాలి మరియు మరొకరు సరైన మార్గంలో ఊరేగింపును నడిపించాలి. ఊరేగింపులకు ఇరువైపులా తాళ్లు పట్టుకోవడానికి కనీసం నలుగురు వ్యక్తులు ఉండాలి. దీంతో ఊరేగింపులు సులువుగా ముందుకు సాగడంతోపాటు ప్రమాదాలు జరగకుండా వాహనాలకు సౌకర్యంగా ఉంటుంది . ఊరేగింపులో పాల్గొనే తల్లులను వారి స్వంత పిల్లలను చూసుకోమని అడగండి.

14) క్రాకర్స్

మీరు బహిరంగ మరియు విశాలమైన ప్రదేశంలో క్రాకర్లను వెలిగించేలా చూసుకోవాలి. రోడ్లపై జనసంచారం ఎక్కువగా ఉండడం వలన ప్రమాదకరం కాబట్టి రోడ్డుపై ఊరేగింపులు జరుగుతున్నప్పుడు మీరు క్రాకర్స్ వెలిగించడం మానుకోవాలి. ఇది కాలుష్యాన్ని నివారించడానికి సహాయపడుతుంది. క్రాకర్స్ వెలిగించడం ఆనందం మరియు ఆనందాన్ని వ్యక్తీకరించే ఏకైక మార్గం కాదు.

15) నిమజ్జన ఊరేగింపు సరైన సమయానికి ప్రారంభం కావాలి. ఊరేగింపులు ఆలస్యంగా బయలు దేరితే రోడ్లపైనే జనం రద్దీగా ఉంటారు. అధిక శబ్ద కాలుష్యం కలిగించే DJ లకు అనుమతిలేధు. కేవలం రెండు బాక్స్ లకు మాత్రమే అనుమతించ బడుతాయి. రోడ్డుపై బిగ్గరగా సంగీతం మరియు మ్యూజిక్ బ్యాండ్ ప్లే చేయడానికి బదులుగా మీరు ఊరేగింపు సమయంలో ఆర్తి లేదా గణేష్ వందన లేదా జై గణేష్, జై గణేష్ కీర్తనలు పాడవచ్చు. మీరు లెజిమ్ లేదా తాల్ వంటి సాంప్రదాయ వాయిద్యాలను కూడా ఉపయోగించవచ్చు. ఇది శబ్ద కాలుష్యాన్ని నివారిస్తుంది.

16) నిమజ్జన ఊరేగింపులో రసాయన సంబందిత రంగులు మరియు ఏ ఇతర పౌడర్స్ ని చల్లడం లాంటివి చేయకూడదు.

17) నిర్ణిత సమయానికే మరియు మీకు కేటాయించిన సమయానికే గణేష్ నిమజ్జం చేయాలి.

18) ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగినట్లయితే Police Station లో గాని 100 నంబర్ కి డయల్ చేసి ఫిర్యాదు చేయగలరు.

19) నిమజ్జనం చెరువులో కాని వాగులో కాని ఇతర నీళ్ళ నిల్వ ఉన్న ప్రదేశాలలో వేసేటప్పుడు నీటి లోతు తెలియనపుడు అందులో దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. చిన్న పిల్లలను వెంట తీసుకోకపోవడమే మంచిది,వినాయకుడిని నిమజ్జనంకి తీసుకొనివెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు.

## గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కృష్ణమూర్తి ఎన్నిక..

భువనగిరి :అమృత్ తెలంగాణ: గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా పాశం కృష్ణమూర్తి ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం భువనగిరి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూనియర్ కళాశాలలో) టీజీఏ సమావేశం నిర్వహించగా, జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా ఎంఏ సలీం, ఆర్ సవిత, ఏం ఆనందరావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్ లింగయ్య, సంయుక్త కార్యదర్శిగా కే మల్లేష్, వి శ్యాంసుందర్, ఎన్ సుదర్శన్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా సుధాకర్, మహిళా కార్యదర్శిగా ప్రతిభ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కే వెంకటేశం, కళ్యాణి,నాగరాజు, నరసింహ, ఎం.డి అజీజ్, హిమబిందు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులు రెడ్డి, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ కోశాధికారి ప్రవీణ్ కుమార్, మీనాక్షి పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా
### స్థానిక,సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



వినతి పత్రం సమర్పిస్తున్న అంగన్వాడీ టీచర్లు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 23 జగిత్యాల జిల్లాలోనీ అంగన్వాడీ, టీచర్లు ఆయాలు కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు, వారి యొక్క సాంకేతిక స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ప్రమాదంలో మృతి చెందిన నర్రా శంకర్

మెట్‌పల్లి రూరల్ అమృత్ తెలంగాణ

ఆగస్టు 23 మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది, మెట్ పల్లి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం నర్రా శంకర్ అనే యువకుడు ఆత్మనగర్ నుంచి మెట్‌పల్లికి వస్తున్న సమయంలో ప్రమాద వశాత్తూ ట్రాక్టర్ నుంచి పడిపోవడంతో ట్రాలీ అతనిపై నుంచి దూసుకెళ్లింది. శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడనీ పోలీసులు తెలిపారు,మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్పిటల్లో రోగి మృతి ఆందోళనకు దిగిన రోగి బంధువులు



ఆందోళన చేస్తున్న రోగి బంధువులు

జగిత్యాల టౌన్ అమృత్ తెలంగాణ ఆగస్టు 23 జగిత్యాల లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగి మృతి చెందడంతో బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగిన ఘటన జగిత్యాల పట్టణంలో చోటుచేసుకుంది. రాయికల్ మండల కేంద్రానికి చెందిన బైరి లక్ష్మణ్(55) గుండె సంబంధిత వ్యాధితో ఈనెల 18న జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. ఆరోగ్యశ్రీ కింద శస్త్ర చికిత్సకు దరఖాస్తు చేసుకోగా ఈ నెల 21 వ తేదీన అప్రూవల్ వచ్చింది. ఈ క్రమంలో శనివారం సర్జరీ చేసేందుకు ఆపరేషన్ థియేటర్ కు తీసుకువెళ్లిన కొద్దిసేపటి తర్వాత లక్ష్మణ్ మరణించాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే లక్ష్మణ్ చనిపోయాడంటూ ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని పట్టుబట్టడంతో విషయం తెలుసుకున్న జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ మృతుడి బంధువులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

## నానో యూరియాతో అధిక లాభాలు: డా.బైరి రమేష్ గౌడ్



ఆలేరు :అమృత్ తెలంగాణ: నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని సోమేశ్వర రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ బైరి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కొలనుపాక సోమేశ్వర రైతు సంఘం లో రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని,దిగుబడి పెరుగుతుందన్నారు. మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర రైతు సంఘం ఉపాధ్యక్షులు శ్యామల మాధవరెడ్డి, బెల్లంకొండ వేణుగోపాల్, కార్యదర్శి చిరబోయిన మల్లేశం, కోశాధికారి గాదె సోమిరెడ్డి, సభ్యులు జూల పాపయ్య, ఏ మల్ల శ్రీనివాస్ రెడ్డి, దొంతిరి శంకర్ రెడ్డి, మద్ది దశరథ రెడ్డి, కోకల అశోక్ తదితరులు ఉన్నారు.

## సీపీఎస్ ఎత్తివేసి ఓపిఎస్ అమలు చేయాలి

ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: సీపీఎస్ విధానాన్ని ఎత్తివేయాలని, ఒపీఎస్ విధానం అమలు చేయాలని పీఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ అన్నారు. ఈ విషయమై శనివారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవిని ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ విధానం కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో 28 తీసుకువచ్చిన రోజును ఉద్యోగ, ఉపాధ్యాయ సిపిఎస్ బాధితులకు చీకటి రోజుగా భావిస్తూన్నట్లు పేర్కొన్నారు ఈ 28 జీవోను రద్దు పరచాలని అన్నారు.

## వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్..ఆరోగ్య పరిరక్షణ గురించి వీక్లీ పరేడ్

విధినిర్వహణ ఎంత ముఖ్యమో,
ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం
విధినిర్వహణలో క్రమశిక్షణ, చాలా ముఖ్యం
వీక్లీ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



మంచిర్యాల్ కొమురం భీం జిల్లా నిజాంబాద్ జిల్లా కరీంనగర్ జిల్లా వార్తలు పెట్టండి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది.సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు.పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు.మరియు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు సైబర్ నేరాలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సర్వీసుకు సంబంధించిన మరియు వ్యక్తిగత మైన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు రవీంద్ర నాయక్,గోవర్ధన్ రెడ్డి, , మల్లేష్,ఎమ్.కృష్ణ, సాయి కుమార్, సమ్మయ్య, రిజర్వ్ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, రమేష్, శ్రీపాల్, ఎస్ఐలు, ఆర్.ఎస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనలు ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు




ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: రిమ్స్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే ఉద్యమలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్లర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ..గత మూడు సంవత్సరాలనుండి ప్రతి నెల 10 లోపు రిమ్స్ కార్మికులకు అకౌంట్లో వేతనాలు పడేవన్నారు. కానీ గత నెల వేతనాలు ఈ నెల 23వ తేదీ అయిన వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున వెంటనే రిమ్స్ డైరెక్టర్ కానీ కాంట్రాక్టర్ కానీ వేతనాలు వచ్చే బుధవారం లోపు పెండింగ్ వేతనాలు కార్మికుల అకౌంట్ లో వేయక పోతే గురువారం నుండి ఉద్యమాలు తప్పవని రిమ్స్ డైరెక్టర్, సంబంధిత కృష్ణ కాంట్రాక్టర్ కు హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షురాలు జి.సంగీత, యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మ, వెంకటేష్ పోలసాని, కమలమ్మ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు ప్రారంభం..



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేస్తున్నారు. అయితే, 20 రోజులుగా కేంద్ర ప్రభుత్వ యుడాయి సంస్థతో ఒప్పందం ముగియడంతో నెట్వర్క్ సమస్యలు, బ్యాటరీ లోపాలు వంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనిని అధిగమించేందుకు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ముఖ గుర్తింపు సాంకేతికత (ఎస్ఆర్ఎస్ఏ)ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ హాజరు నమోదులో కచ్చితత్వాన్ని, సమయపాలనను నిర్ధారిస్తుందని అధికారులు భావించారు. ఇందులో భాగంగానే శనివారం జిల్లాలో ఫేస్ రికగ్నిషన్ సిస్టం అమలును జిల్లా ఇంటర్ విద్యాధికారి జాధవ్ గణేష్ కుమార్ ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హాజరు తీసుకునే విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కలశాలకు హాజరు కావాలని సూచించారు.

# సమాచార హక్కు చట్టం భారత పార్లమెంటు చేసిన ఒక చట్టం



కామారెడ్డి :అమృత్ తెలంగాణ: సమాచార హక్కు చట్టం భారత పార్లమెంటు చేసిన ఒక చట్టం అని సమాచార హక్కు చట్ట రాష్ట్ర డైరెక్టర్ యం. ఏ. సలీం అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా సమీపంలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందేందుకు సమాచార హక్కు ద్వారా సమాచారాన్ని పొందుతారన్నారు. ఈ చట్టం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఉద్దేశించబడిందన్నారు. దీని కింద, పౌరులు కార్యాలయాల్లోని వివిధ సమాచారం పత్రాలు, రికార్డులు, ఎలక్ట్రానిక్ డేటా వంటి సమాచారాన్ని అభ్యర్థించవచ్చున్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యాలు ప్రభుత్వ సంస్థల పనితీరులో పారదర్శకతను పెంచడం, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చూడటం, పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును చట్టబద్ధం చేయడం సమాచార హక్కు చట్ట యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. భారతీయ పౌరులు ఏ ప్రభుత్వ సంస్థలోనైనా సమాచారం కోసం లిఖితపూర్వకంగా అభ్యర్థన చేయవచ్చని, సమాచార నిబంధన ప్రకారం పౌరులు అభ్యర్థించిన సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలన్నారు. ప్రజా అధికారి, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి సమాచారాన్ని పొందవచ్చని, అప్పీలు సమాధానం రాకపోతే లేదా అసంతృప్తిగా ఉంటే పౌరులు మొదటి అప్పీలేట్ అధికారిని సంప్రదించవచ్చున్నారు. భారతదేశ పౌరులు మాత్రమే ఈ చట్టం కింద సమాచారం కోసం అభ్యర్థనలు చేయవచ్చానారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12, 2005న భారతదేశమంతటా అమలులోకి వచ్చిందన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పరీక్ష ప్యాడ్ లను అందజేసిన కేతు రమణారెడ్డిని అభినందించారు. ఇటీవల ప్రభుత్వ అవార్డు అందుకున్న నాజియా మస్రత్ ను పాఠశాల, సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణ రెడ్డి, అడ్వకేట్ ఈక శ్రీనివాస్ రావు, మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, చారి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఇందిరా పార్కు వద్ద మహాధర్నా



కామారెడ్డి : అమృత్ తెలంగాణ: దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలైన పిఆర్సి, పెండింగ్ డిఏలు, సిపిఎస్ రద్దు, 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డుల మంజూరి, 398 వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, డీఎస్సీ - 2004 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం%ౌ% తదితర 63 డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్పిసి ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర జరుగుతున్న మహా ధర్నాకు కామారెడ్డి నుండి యుఎస్పిసి నాయకులు బయలుదేరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా రాష్ట్ర వ్యాప్త బస్ యాత్ర, రాష్ట్ర స్థాయి ధర్నా ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాకు నాయకులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు , టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, డీటీఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల, టి ఎస్ పి టి ఏ జిల్లా అధ్యక్షులు నరేందర్ యుఎస్పిసి జిల్లా నాయకులు వెంకటరెడ్డి, నళిని, ప్రభాకర్ , సాయిలు, నీరడి నారాయణ, శ్రీనివాస్, శ్యామ్, వాణి, ,సాంగోజు, బాలయ్య, బాబురావు,, నారాయణ, ప్రకాష్, గఫర్, అన్వర్, హరీష్, సునీల్, రూప్సింగ్, గోపాల్, దేవిజేయా నాయక్ తదితరులు వెళ్లారు.

## సీపీ ముందు 13 మంది బైండోవర్




కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: జిల్లా అదనపు మెజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్ ముందు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 13మంది శనివారం బైండోవర్ చేశారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్-ఉల్-నబి, దుర్గామాత ఉత్సవం సందర్భంగా డీజే ఆపరేటర్లు, డీజే యజమానులు, ట్రబుల్ మాంగర్స్, బోధన్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలలో గతంలో నమోదైన కేసుల లోని నిందితులను బైండోవర్ చేశారు. వచ్చే 6 నెలల పాటు సత్ప్రవర్తనతో ఉండాలని డీజే యజమానులకు రూ.2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్ కు రూ. లక్ష, డీజే ఆపరేటర్లకు రూ.50వేలు స్వంత పూచీకత్తు పై బైండోవర్ చేశారు. పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లు అయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేసి జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 05, ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 03, రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిని బైండోవర్ చేశారు.

## రూ.2 కోట్ల విలువ 424 కిలోల గంజాయి పట్టివేత

భద్రాద్రి అమృత్ తెలంగాణ: కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండల పరిధిలోని వెంకట్యాతండా సమీపంలో లారీలో తరలిస్తున్న రూ.2 కోట్ల విలువైన నిషేధిత గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం..వెంకట్యాతండా సమీపంలో సిసియస్ పోలీసులు, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆ మార్గంలో వస్తున్న ఒక లారీని తనిఖీ చేయగా 424.950 కేజీల గంజాయి లభించింది. దీని విలువ మార్కెట్లో 2 కోట్ల12 లక్షల 47 వేలు ఉంటుంది. నిందితులు ఒడిశాలో కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా రాజస్థాన్ తరలిస్తున్నారు. నిందితుల్లో ప్రభులాల్ గుర్జార్, శివరాజ్ గుర్జార్ పట్టుబడగా రాంబాబు, నారాయణ గుర్జార్ పరారీలో ఉన్నారు. మీడియా సమావేశంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు రాజేందర్, శ్రీకాంత్, సిసిఎస్ సిబ్బంది సిఐ రమాకాంత్, ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

# కట్టుకున్నవాడే కడతేర్చాడు



అమృత్ తెలంగాణ: జీవితాంతం కలిసి జీవించాల్సిన భర్తే కాలయముడై భార్యను కడతేర్చిన ఘటన కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలంలో రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికుల కథనం ప్రకారం.. స్థానిక జ్యోతినగర్ కాలనీలో సదాశివనగర్ గ్రామానికి చెందిన చిందం లక్ష్మి అలియాస్ లింగవ్వ (40)ను ఆమె భర్త చిందం రవి హత్య చేసిన సంఘటన కలకలం రేపింది. శుక్రవారం రాత్రి చిందం రవి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. భార్య వంట చేస్తుండగా, దంపతుల మధ్య తగవు చోటుచేసుకుంది. ఆ సమయంలో భార్యభర్తను కొట్టిన కారణంగా కోపానికి గురై సమీపంలో ఉన్న రాయితో భార్యపై దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. వారికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు సురేశ్ హైదరాబాద్‌లో ఉండగా, చిన్న కుమారుడు మహేష్ దుబాయ్‌లో పనిచేస్తున్నాడు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్పరాజ్ ఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ ద్వారా ఫొటోగ్రఫీ, ఆధారాలు సేకరించారు. ఘటన సమాచారాన్ని మృతురాలి కుమారులకు అందజేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థులకు మంచి విద్య బోధన అందించాలి




మిరుదొడ్డి :అమృత్ తెలంగాణ: విద్యార్థులకు మంచి విద్య బోధన అందించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి దోమకొండ అంజగౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎఫ్ఎల్ ఎమ్, టీఎల్ ఎం మేళ నిర్వహించారు. విద్యార్థులకు మంచి బోధన అందించడానికి ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉండాలని సూచించారు. నేటి బాలురు రేపటి భాయ్ భారత పౌరులుగా తీర్చిద్దడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యాల వల్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పు అన్నారు. అనంతరం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి లు కలిసి జ్యోతి ని వెలిగించి ప్రారంభించారు. ,ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాసన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందనీ, రాష్ట్ర విద్యా వ్యవస్థలో అక్బరుపేట భూంపల్లి మండలం ముందంజలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేందర్,చిట్టాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాలకిషన్,మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలగౌడ్,నాయకులు పాపని సురేష్,చాకలి రంజిత్,అనిల్,మండలం లోని ప్రభుత్వ పాటశాలల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

# రాయపోల్ మండలానికి ముగ్గురు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



రాయపోల్:అమృత్ తెలంగాణ: ప్రభుత్వం చేపట్టిన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల పదోన్నతులలో రాయపోల్ మండలానికి ముగ్గురు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేటాయించబడ్డారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలానికి కేటాయించబడిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా రిటైర్డ్ అయిన ప్రధానోపాధ్యాయుల స్థానలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల ఉద్యోగాలను స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల పదోన్నతులతో భర్తీ చేశారు. దానిలో భాగంగానే రాయపోల్ మండలానికి ముగ్గురు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పై వచ్చారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతి పై మీసా వెంకటేశ్వర్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం సింగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతి పై బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వచ్చి ప్రమీల బాధితులు చేపట్టారు. అలాగే రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతి పై వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పై గోవర్ధన్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదోన్నతి పొంది ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేసి స్వాగతం పలికారు. అలాగే రాయపోల్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు కు టిపిటిఎఫ్ రాయపోల్ మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి స్వాగతం పలకడం జరిగిందని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి కనకయ్య తెలిపారు.

# ప్రభుత్వానికి మద్యం సరఫరా చేయడంలో ఉన్నంత ధ్యాస యూరియా సరఫరా చేయడంలో లేదు




మిరుదొడ్డి : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడంలో ఉన్న ధ్యాస యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వానికి లేకుండా పోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం పాస్ బుక్ లతో రైతులు క్యూ లైన్ లో గంటలు తరబడి నిలబడిన యూరియా దొరకని పరిస్థితి ఉందన్నారు. రైతులు ఖాళీ మద్యం సీసా పాస్ బుక్ ల పై పెట్టి నిరసన వ్యక్తం చేశారు. యూరియా దొరకని రైతులు అధికారులను రైతు వేదికలో బంధించారు. దీంతో రైతు వేదిక వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామ రైతు వేదిక వద్ద యూరియా వచ్చిందని తెలవడంతో, ఉదయం నాలుగు గంటల నుండి రైతులు పాసుబుక్కులు లైన్లో పెట్టి క్యూ కట్టారు. కొంతమంది రైతులు ఖాళీ మద్యం సీసాలు పాస్బుక్ లపై పెట్టి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని, రైతులు పండించే పంటకు యూరియా కావాలంటే మాత్రం దొరకడం లేదన్నారు. యూరియా దొరకని రైతులు వ్యవసాయ అధికారులను రైతు వేదికలో బంధించి ఆందోళన చేశారు. రైతు వేదిక వద్ద ఒక్కసారిగా ఉధృత పరిస్థితులు నేలకొండలతో పోలీసులు రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ,ఎంపీ రఘునందన్ రావు యూరియా కొరత లేదని కల్లబొల్లి కథలు చెప్పి, రైతులను మోసం చేయడం సరైనది కాదని విమర్శించారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి యూరియా దొరకక వెను తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు ఎస్ఐ సమత ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్కసారిగా రైతులు యూరియా కోసం తోసుకు రావడంతో పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!



నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com